

కుటుంబంలో వ్యక్తిగా సేవలు



ఎస్.పాలగిరికి చెందిన గజ్జల హేమలత గ్రామంలో వలంటీర్‌గా సేవలందిస్తోంది. తమకు కేటాయించిన 50 ఇళ్లలో వృద్ధులకు పింఛన్ పంపిణీ చేయడంతో పాటు వారిలో ఏవరైనా అనారోగ్యంతో బాధపడుతుంటే వారికి మనో ధైర్యం చెప్పేది. అవసరమైతే వారికి ఆస్పత్రికి తీసుకెళ్లి వైద్యం చేయించేది. ఈమె సేవలను మరువలేమని స్థానికులు అంటున్నారు. – వీరపునాయునిపల్లె

హేమలత సేవలు మరువలేనివి..



నాపేరు శిరిగిరెడ్డి లక్ష్మి నారాయణమ్మ. మాది ఎస్.పాలగిరి. మావలంటీర్ హేమలత కరోనా సమయంలోనే కాకుండా ప్రస్తుతం కూడా సేవలు అందిస్తోంది. నేను పెరాలసీస్‌తో మంచంలోనే ఉన్నాను. ప్రతి నెల ఒకటోతారికు మాఇంటికి వచ్చి పింఛన్ అందిస్తోంది. అలాగే నా ఆరోగ్య పరిస్థిని తెలుసుకుని సాయపడేది. హేమలత సేవలు మరువలేనివి.

కరోనా సమయంలో..



సింహాద్రిపురంకు చెందిన వలంటీర్ రాజకుమారి కరోనా సమయంలో చేసిన సేవలు మరువలేం. గుమ్మం దాటి బయటకు రావాలన్నా కూడా ప్రజలు జంకుతుంటే బాలింత అయిన వలంటర్ రాజకుమారి వలంటీర్ వ్యవస్థకు చెడ్డపేరు రాకుండా సేవలు చేయడం అద్భుతం అంటున్నారు స్థానికులు. ఆ వలంటీర్‌కు దండాలు పెట్టాల్సిందే. – సింహాద్రిపురం

బాలింత అయినా సేవ చేసింది



మా వలంటీర్ రాజకుమారి కరోనా సమయంలో బయపడకుండా మా ఇంటికి వచ్చి పింఛన్ అందించేది. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలు అందించేది. అలాగే కరోనా సమయంలో ప్రతిఇంటికీ వెళ్లి ప్రజల ఆరోగ్యవిషయాలను తెలుసుకుని వారికి సహాయం చేసేది.
– గంగులమ్మ(స్థానికురాలు), సింహాద్రిపురం

అందరికీ అందుబాటులో ఉంటూ



చక్రాయపేట మండలం కె.ఎర్రగుడి గ్రామం బీఎస్ తాండాకు చెందిన బుక్కే కళ్యాణి తన పరిధిలోని 50 కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించడంలో ముందుంటోంది. వృద్ధులకు సేవ చేయడం ఎంతో సంతోషంగా ఉందంటోంది. వేకువ జామునే వెళ్లి పింఛను అందించి వారి మన్ననలు పొందుతోంది. అలాగే ప్రతి ఒక్క అర్హులకు సంక్షేమ పథకాలు అందించాలన్నదే తమ ధ్యేయం అంటోంది. – చక్రాయపేట

వారి వల్ల ఎంతో మేలు జరుగుతోంది..



నాపేరు ఇస్లావత్ నాయుడు నాయక్, మాది బీఎస్‌తాండ. మా వలంటీర్ కళ్యాణి వల్ల మాకు ఎంతో మేలుజరుగుతోంది. ప్రభుత్వ సంక్షేమ పథకాల పట్ల ప్రజలకు అవగాహణ కల్పించడంతోపాటు వారికి అవసరైన సర్టిఫికెట్లను వారికి అందించడంలో ఎంతగానో ఉపయోగపడుతోంది. ముఖ్యంగా వృద్ధులు పింఛన్ల కోసం పడికాపులు కాయకుండా ఇంటి వద్దకే తెచ్చి ఇస్తున్నారు.

వలంటీర్‌గా చేయడం మహాభాగ్యం



పులివెందుల టౌన్‌కు చెందిన వలంటీర్ అర్చన తనకు కేటాయించిన 50 ఇళ్లకు తన బాధ్యతగా తన కుటుంబంగా భావించి సేవలందిస్తోంది. సీఎం జగనన్న తనకు పెద్ద కుటుంబాన్ని ఇచ్చారని భావించి ప్రజలకు వారి సమస్యలను తెలుసుకుని వారికి అవసరమైన పథకాలు మంజూరైయ్యేలా చేస్తోంది. అంగ వైకల్యం ఉన్న వారికి తనే ఇంటి కుమార్తెగా ఉంటూ సేవలందిస్తోంది. – పులివెందుల టౌన్

ఇంటికి పెద్ద కుమార్తెగా ఉంటోంది



నా పేరు రంగనాయకమ్మ, మాది పులివెందుల టౌన్. నాకు ఒక కుమార్తె ఉండేది. కుమార్తెకు పెళ్లి చేయడంతో వెళ్లిపోయింది. నేను ఒంటరిగా ఉన్నాను. ఆ సమయంలో వలంటీర్ అర్చన నాకు ఏ అవసరం వచ్చినా నేనున్నానంటూ భరోసా ఇచ్చేది. నా ఇంటికి పెద్ద కుమార్తెగా నిలిచింది. ప్రభుత్వ పథకాలన్ని సమయానికి అందిస్తోంది. – రంగనాయకమ్మ(లబ్ధిదారురాలు), పులివెందుల

గ్రామ స్వరాజ్య పాలన జగనన్నతోనే సాధ్యం



జమ్మలమడుగులో సర్టిఫికెట్‌లను ప్రధానం చేస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి



తప్పెట్లలో అబ్ధిదారులకు సర్టిఫికెట్లను అందజేస్తున్న ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి



పులివెందులలో లబ్ధిదారులకు సర్టిఫికెట్లను అందిస్తున్న వైఎస్ మనోహర్‌రెడ్డి

జమ్మలమడుగు : గ్రా స్వరాజ్య పాలన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమని ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డి తెలిపారు. బుధవారం పట్టణంలోని మొయిన్ బజార్‌లో ఉన్న 17, 18వ వార్డుల సచివాలయంలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం లబ్ధిదారులకు సర్టిఫికెట్లను అందజేశారు. అలాగే మున్సిపాలిటీ పరిధిలో స్వచ్ఛ సంకల్ప్‌క్లీన్‌లో భాగంగా మున్సిపాలిటీలో 6 నూతన ఎలక్ట్రికల్ ఆటోలను ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్‌పర్సన్ వేల్పుల శివమ్మలు ప్రారంభించారు. మున్సిపల్ వైస్ చైర్మన్‌లు పోరెడ్డి రామలక్షు మ్మ, సింగరయ్య, కౌన్సిలర్లు గౌరీనాథ్, బేపారి షామీర్ ఆలీ, ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ మార్బల్ శ్రీను, మున్సిపల్ కమిషనర్ జీ.వెంకట్రామిరెడ్డి, కోఆప్షన్ సభ్యులు ఫయాజ్ బాషా పాల్గొన్నారు.

మైలవరంలో..

జమ్మలమడుగు రూరల్ (మైలవరం) : మండలంలోని తలమంచిపట్నం గ్రామంలో బుధవారం జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో మైలవరం మండల ఎంపీపీ చేరెడ్డి సావిత్రి పాల్గొని మాట్లాడారు. అనంతరం 450 సర్టిఫికేట్లను ప్రజలకు అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ తిరుపతయ్య, ఎంపీడీఓ వై. రామచంద్రారెడ్డి, ఎఓ చంద్రమౌళిరెడ్డి, సర్పంచ్ చంద్రశేఖర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు మండల కన్వీనర్ డి. మహేశ్వరరెడ్డి, చేరెడ్డి చెన్నకేశవరెడ్డి, విష్ణు పాల్గొన్నారు.

ఎర్రగుంట్లలో..

ఎర్రగుంట్ల : పట్టణంలోని 9వ వార్డు సచివాలయ పరిధిలోని 18, 19 వార్డులలో మున్సిపల్ చైర్మన్ ఎం.హర్షవర్ధన్‌రెడ్డి అధ్యక్షతన బుధవారం జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమం ఎమ్మెల్యే డాక్టర్ ఎం.సుధీర్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. అనంతరం లబ్ధిదారులకు ధృవీకరణ పత్రాలను ఆయన అందజేశారు. కౌన్సిలర్లు లక్ష్మీఈశ్వరీ, శివప్రసాద్, కో ఆప్షన్ సభ్యులు డి.సూర్యనారాయణ రెడ్డి, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ హరిప్రసాద్‌రెడ్డి, పార్టీ నాయకులు మధుసూదన్‌రెడ్డి, కెవీ సుబ్బారెడ్డి, జెక్కు చెన్నకృష్ణారెడ్డి, మహబూబ్‌వలి, ఎండీఆర్, ఉమామహేశ్వరీ, జీరెడ్డి మల్లిఖార్జునరెడ్డి, వై.రాజారెడ్డి, సాయిప్రసాద్‌రెడ్డి, మున్సిపల్ మేనేజర్ పుల్లయ్య, ఆర్ఓ గంగిరెడ్డి, వలంటీర్లు పాల్గొన్నారు.

కమలాపురంలో...

కమలాపురం : జగనన్న సురక్ష కార్యక్రమంలో ఏవరూ ఊహించని విధంగా సర్టిఫికెట్లు జారీ చేస్తున్నామని జాయింట్ కలెక్టర్ గణేష్‌కుమార్ తెలిపారు. బుధవారం మండలంలోని టి.చదిపిరాళ్ల గ్రామంలో నిర్వహించన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డితో కలసి ఆయన లబ్ధిదారులకు సర్టిఫికెట్లు అందజేసి మాట్లాడారు. ఏపీపీఎస్‌సీ బోర్డు మెంబర్ సుధాకర్‌రెడ్డి, ఉత్తమారెడ్డి, రాజుపాళెం సుబ్బారె డ్డి, పీవీ క్రిష్ణారెడ్డి, మునీంద్రారెడ్డి, జయసుబ్బారెడ్డి, చిన్ని, సర్పంచ్ నాగరత్నమ్మ, ఎంపీటీసీ ప్రభావతమ్మ, జడ్పీటీసీ సుమిత్రా రాజశేఖర్‌రెడ్డి, ఎన్‌సీ పుల్లారెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, పుత్తా మధు, గండి భాస్కర్ పాల్గొన్నారు.

వల్లూరులో..

వల్లూరు : మండల పరిధిలోని తప్పెట్లలో బుధవారం జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఎమ్మెల్యే పీ రవీంద్రనాథరెడ్డి పాల్గొని మాట్లాడారు. రా ష్ట్రంలో సంక్షేమ పథకాల గురించి చెప్పగానే ముగ్గురు ముఖ్యమంత్రులు గుర్తుకు వస్తారని. వారిలో ఒకరు ఎన్టీఆర్ కాగా మరొకరు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, మూడో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. వీరు ముగ్గురు ప్రజా సంక్షేమ పథకాలతో చరిత్రలో నిలిచిపోయారన్నారు. అనంతరం ప్రజలకు సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. మాజీ జడ్పీటీసీ సభ్యులు అబ్బిరెడ్డి వీరారెడ్డి, జడ్పీటీసీ వెంకటసుబ్బయ్య, వైఎస్ఆర్‌సీపీ నేతలు ఇందిరెడ్డి శంకర్‌రెడ్డి, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు రామచంద్రారెడ్డి, సర్పంచ్ పుత్తా శ్రీనివాసులురెడ్డి, మాజీ సర్పంచ్ వెంకట్రామిరెడ్డి, రవీంద్రారెడ్డి, ముకుందారెడ్డి, బాల మైసూరారెడ్డి, సుబ్బారెడ్డి, బాబు రెడ్డి, రాజారెడ్డి, జగన్ మోహన్‌రెడ్డి, సాయిరెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, ప్రసాద్‌రెడ్డి, ఎంపీడీవో జుబేద, తహసీల్దార్ శంకర్‌రావు, ఈవో పీఆర్‌డీ ప్రసాద్ పాల్గొన్నారు.

చింతకొమ్మదిన్నెలో..

చింతకొమ్మదిన్నె : కడప నగర పాలక సంస్థ పరిధిలోని ఊటుకూరు 1, 2, సచివాలయాలతో పాటు పాపాసాహెబ్‌పేట సచివాలయాల్లో బుధవారం జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి పాల్గొని లబ్ధిదారులకు ధృవీకరణ పత్రాలను అందజేసి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వ పరిశ్రమల సలహాదారుడు రాజోలి వీరారెడ్డి, డిప్యూటీ మేయర్ బండి నిత్యానందరెడ్డి, 17వ డివిజన్ కార్పొరేటర్ చంద్రహాసరెడ్డి రెడ్డి, 16వ డివిజన్ ఇన్‌చార్జ్ నాగిరెడ్డి ప్రసాద్‌రెడ్డి, మండల కన్వీనర్ గూడా ప్రభాకర్‌రెడ్డి, కో కన్వీనర్ కళాయాదవ్, మాజీ కన్వీనర్ గుత్తిరెడ్డి శ్రీనివాసులురెడ్డి, మండల ఉపాధ్యాక్షుడు గజ్జల సుధాకర్‌రెడ్డి, ఈడిగ కార్పొరేషన్ డైరెక్టర్ కృష్ణయ్య, సర్పంచ్ వర్దిరెడ్డి సురేంద్రారెడ్డి, ఎంపీటీసీ వెంకటరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పులివెందులలో..

పులివెందుల టౌన్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్‌లు తెలిపారు. బుధవారం పట్టణంలోని రాజీవ్‌కాలనీ వార్డు సచివాలయంలో మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. అనంతరం లబ్ధిదారులకు 923 పలు పత్రాలను వారు అందించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ హాఫీజ్, కౌన్సిలర్ రాజేశ్వరి, కో ఆప్షన్ సభ్యులు చంద్రమౌళి, జగనన్న కన్వీనర్లు, గృహ సారథుల ఇన్‌చార్జి చంద్రమౌళి, డీటీ వీశేఖర్, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

పెండ్లిమర్రిలో..

పెండ్లిమర్రి : జగనన్న సురక్ష పథకం ప్రజలకు వరం లాంటిందని ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి, రాష్ట్ర ఏపీ ఎస్ఆర్టీసీ చైర్మన్ ఏ.మల్లికార్జునరెడ్డిలు తెలిపారు. పెండ్లిమర్రి గ్రామ సచివాలయంలో బుధవారం జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. పెండ్లిమర్రిలో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయాన్ని వారు ప్రారంభించారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ చంద్రారెడ్డి, జెడ్పీ వైస్ చైర్మన్ బాలయ్య, మండల స్పెషలాఫీసర్ ప్రభాకర్‌రెడ్డి, సింగల్ విండో అధ్యక్షుడు నాగేంద్రారెడ్డి, సర్పంచ్ నాగమల్లారెడ్డి, ఎంపీటీసీ కృష్ణయ్య, మాజీ సర్పంచ్ రఘునాథ్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు పెద్ద సిద్దారెడ్డి, నాగమల్లారెడ్డి, మల్లికార్జునరెడ్డి పాల్గొన్నారు.

సింహాద్రిపురంలో..

సింహాద్రిపురం : మండలంలోని పైడిపాలెం గ్రామ సచివాలయంలో బుధవారం వైఎస్సార్‌సీపీ నాయకుడు శివారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో మండల స్పెషలాఫీసర్ నాగలింగాచారి పాల్గొని మాట్లాడారు. అనంతరం లబ్ధిదారులకు సర్టిఫికెట్లను అందించారు. వైఎస్సార్‌సీపీ నాయకులు ద్వారకనాథరెడ్డి, సోమశేఖర్‌రెడ్డి(ఒక్కడు) పాల్గొన్నారు.

వేంపల్లెలో..

వేంపల్లె : స్థానిక 5వ సచివాలయంలో ఎంపీడీఓ మల్లికార్జునరెడ్డి అధ్యక్షతన బుధవారం జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఎంపీపీ లక్ష్మీగాయత్రి పాల్గొని లబ్ధిదారులకు ధృవీకరణ పత్రాలను అందజేసి మాట్లాడారు. ఎంపీటీసీలు కొండయ్య, బ్రహ్మయ్య, వార్డు సభ్యులు సురేంద్ర, గాలి హరిప్రసాద్ పాల్గొన్నారు.

వీరపునాయునిపల్లెలో..

వీరపునాయునిపల్లె : మండలంలోని ఇందుకూరు సచివాలయంలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి పాల్గొని లబ్ధిదారులకు ధృవీకరణ పత్రాలను అందజేశారు. ఆర్డీఓ వెంకటేశ్వర్లు, రాష్ట్ర మైనింగ్ డైరెక్టర్ వీరప్రతాపురెడ్డి, సివిల్ సప్లై డైరెక్టర్ గోపాల్‌రెడ్డి, మండల అధ్యక్షుడు రఘునాథ్‌రెడ్డి, జగనన్న సురక్ష పరిశీలకుడు హిదాయతుల్లా, ఎంపీడీఓ చంద్రశేఖర్‌రెడ్డి, తహసీల్దార్ రమేష్, ఎంపీటీసీ రమేష్‌రెడ్డి, నాయకులు విశ్వనాథరెడ్డి, ప్రకాశ్‌రెడ్డి, నందకుమార్‌రెడ్డి, వెంకటేసు పాల్గొన్నారు.

అభివృద్ధికి పెద్ద పీట వేస్తున్న ప్రభుత్వం



తహసీల్దార్ కార్యాలయ అదనపు గదులను ప్రారంభిస్తున్న పాడా ఓఎస్డీ, జెడ్పీటీసీ

వేంపల్లె : రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధికి పెద్ద పీట వేస్తోందని పాడా ఓఎస్డీ అనిల్‌కుమార్‌రెడ్డి తెలిపారు. బుధవారం వేంపల్లెలో పాడా నిధులతో నిర్మించిన తహసీల్దార్ కార్యాలయం అదనపు గదులను ఆర్డీఓ వెంకటేష్, తహసీల్దార్ చంద్రశేఖరరెడ్డి, జెడ్పీటీసీ రవికుమార్‌రెడ్డి, ఎంపీపీ లక్ష్మీగాయత్రిలతో కలిసి ఆయన ప్రారంభించి మాట్లాడారు. రూ.15 లక్షల వ్యయంతో తహసీల్దార్ నూతన చాంబర్‌తోపాటు అర్జీదారుల కోసం ప్రత్యేక గదిని ఏర్పాటు చేశామన్నారు. తహసీల్దార్ కార్యాలయ ముఖద్వారం సుందరంగా తీర్చిదిద్దారని సంతోషం వ్యక్తం చేశారు. స్పందన ద్వారా వచ్చే అర్జీదారుల సమస్యలను జాప్యం లేకుండా త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. తహసీల్దార్ చంద్రశేఖర రెడ్డి మాట్లాడుతూ సమస్యలతో తహసీల్దార్ కార్యాలయానికి వచ్చే ప్రజలకు సహకారం అందించేందుకు కృషి చేస్తామని, ప్రజలకు మరింత చేరువైనందుకు సిబ్బంది కష్టపడి పనిచేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ మల్లికార్జునరెడ్డి, పీఆర్ డీఈ రవిచంద్రారెడ్డి, డీటీ శివలక్ష్మి, ఆర్ఐ లోకేష్, సర్వేయర్ శివారెడ్డి, పంచాయతీ ఈఓ సుబ్బారెడ్డి, ఎస్ఐ తిరుపాల్ నాయక్, హజ్‌హౌస్ కమిటీ డైరెక్టర్ మునీర్, మండల ఉపాధ్యక్షుడు బాబా షరీఫ్, ఎంపీటీసీలు కటిక చంద్రశేఖర్, మణిగోపాల్‌రెడ్డి, రాజ్‌కుఆర్, హబీబుల్లా, కొండయ్య, పఠాన్ రహమతుల్లా, భారతి, ఏపీఎస్ఆర్టీ కో.ఆర్డినేటర్ ఎం.శ్రీకాంత్‌రెడ్డి, నాయకులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

అర్హులందరికీ ఓటు హక్కు కల్పించాలి



మాట్లాడుతున్న ఆర్ఓ చంద్రమోహన్

కమలాపురం : అర్హత ఉన్న యువతీ యువకులందరికీ ఓటు హక్కు కల్పించాలని రిటర్నింగ్ ఆఫీసర్ చంద్రమోహన్ తెలిపారు. బుధవారం ఎంపీడీఓ సభా భవనంలో మండలంలోని బీఎల్ఓలకు నిర్వహించిన ఒక రోజు శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. 2024 జనవరి 1వ తేదీ నాటికి 18 ఏళ్లు నిండి స్థానికంగా నివాసం ఉన్న యువతీ యువకులకు ఓటు హక్కు కల్పించాలన్నారు. పెళ్లి అయిన వారివి, మరణించిన వారి ఓట్లు తొలగించేందుకు సిఫార్సు చేయాలన్నారు. ముఖ్యంగా ఇంటింటికీ తిరిగి ఓటరు జాబితా పరిశీలించి తప్పులుంటే కరెక్షన్ చేయాలన్నారు. ఆధార్ అనుసంధానం, ఎపిక్ కార్డు నెంబర్ తదితర వివరాలను పరిశీలించాలన్నారు. ఎపిక్ కార్డులో ఫొటో సరిగా లేక పోతే వారి వద్ద నుంచి పాస్ట్‌పోర్ట్ సైజు ఫొటోలు తీసుకుని స్కాన్ చేయాలన్నారు. కొత్త ఓటు నమోదు, తొలగింపులు, మార్పులు, చేర్పులకు తగిన ఫారాలు వినియోగించాలన్నారు. ఓటరు జాబితాలో తప్పొప్పులుంటే సరి చేయాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ సరస్వతి, డీటీలు నరేంద్ర, అహల్య, శ్రీకాంత్, రెవెన్యూ, సచివాలయ సిబ్బంది, బీఎల్ఓలు పాల్గొన్నారు.

ప్రతి భక్తుడికి స్వామి దర్శనం కలిగేలా చూడాలి



ఉత్సవాలపై చర్చిస్తున్న ఓఎస్డీ అనిల్‌కుమార్‌రెడ్డి, ఆర్డీవో వెంకటేశ్వర్లు

చక్రాయపేట : శ్రావణ మాస ఉత్సవాల సందర్భంగా గండికి వచ్చే ప్రతి భక్తుడికి స్వామి దర్శనం కలిగేలా చూడాలని పులివెందుల ఓఎస్‌డీ అనిల్‌కుమార్‌రెడ్డి, ఆర్డీవో వెంకటేశ్వర్లులు సూచించారు. బుధవారం గండి క్షేత్రంలోని సహాయ కమిషనర్ కార్యాలయంలో ఉత్సవాల నిర్వహణపై సమన్వయ కమిటీ భేటీ అయింది. ఆలయ పాలక మండలి సభ్యులుతో పాటు ఆలయ సహాయ కమిషనర్ అలవలపాటి ముకుంద రెడ్డి, అర్చకులు, అధికారులు, ప్రజాప్రతినిధులు భేటీలో పాల్గొన్నారు. తిరుమత తిరుపతి దేవస్థానం సహకారంతో భక్తుల సౌకర్యార్థం తాత్కాలిక డార్మెటరీ, మొబైల్ మరుగు దొడ్లను ఉచితంగా ఏర్పాటు చేయించడమే కాకుండా వంద మంది వరకు పారిశుధ్య కార్మికులను పంపించేలా సంబంధిత అధికారులతో మాట్లాడాలని పలువురు ఓఎస్డీకి వివరించారు. భక్తులకు తాగునీటి సమస్య తలెత్త కుండా చేపట్టాల్సిన ఏర్పాట్లపై ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ విజయ భాస్కర్‌తో చర్చించారు. అలాగే శాంతి భద్రతల పరంగా తీసుకుంటున్న జాగ్రత్తలను ఆర్కే వ్యాలీ ఎస్ఐ రంగారావు వివరించారు. వైద్యశిబిరం ఏర్పాటుపై వైద్యాధికారి శ్రీవాణికి సూచించారు. అలాగే 104 వాహనం శ్రావణ శనివారాల్లో గండిలోనే ఉండేలా డీఎంహెచ్‌వోకు లేఖ పంపాలని ఓఎస్డీ తెలిపారు. పారిశుధ్య చర్యలు పక్కాగా ఉండాలని ఎంపీడీవో శివారెడ్డికి సూచించారు. ట్రిపుల్ ఐటీ విద్యార్థులు, వేంపల్లె డిగ్రీ కాలేజి విద్యార్థులను వలంటీర్లుగా నియమించుకోవాలన్నారు. వీఐపీ పాసులు ఉన్నవారికి ఉదయం 5 గంటల నుంచి 8 గంటల వరకు సాయంత్రం 5 నుంచి 8గంటల వరకు మాత్రమే అనుమతిస్తామన్నారు. టికెట్ల విక్రయం, లడ్డూ ప్రసాదాల టికెట్ల విక్రయానికి సంబంధించి తామే బాధ్యత తీసుకుంటామని చక్రాయపేట ఆంధ్రప్రగతి గ్రామీణబ్యాంకు మేనేజర్ అశోక్ తెలిపారు. మరిన్ని అంశాలపై కూడా వారు చర్చించారు. కార్యక్రమంలో ఏపీఎస్పీడీసీఎల్ ఏడీఈలు శ్రీకాంత్, రమేష్‌రెడ్డి, ఫైర్ ఆఫీసర్ శివప్రసాద రెడ్డి, తహసీల్దారు రాజసింహనరేంద్ర, ఆలయ చైర్మన్ రాఘవేంద్ర ప్రసాద్, ప్రధాన, ఉప ప్రధాన, ముఖ్య అర్చకులు కేసరి, రాజారమేష్, రాజగోపాలా చార్యులు, ఎంపీపీ మాధవీ బాలకృష్ణ, వేంపల్లె జడ్పీటీసీ సభ్యుడు రవికుమార్‌రెడ్డి, మండల సమన్వయ కర్త ఓబుళరెడ్డి, పాలక మండలి సభ్యులు పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరాకు అంతరాయం

లింగాల : లింగాలలోని 33/11కె.వి. విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని లింగాల, లోపట్నూతల, 33/11 కె.వి. తాతిరెడ్డిపల్లె సబ్‌స్టేషన్ పరిధిలోని తాతిరెడ్డిపల్లె, కోమన్నూతలపల్లెలకు ఈనెల 20, 21వ తేదీలలో ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని విద్యుత్ ఏఈ రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. రైతులు గమనించి సహకరించాలని ఆయన కోరారు.

వంతెన నిర్మాణ పనుల పరిశీలన

ఎర్రగుంట్ల : పట్టణంలోని సుందరయ్య కాలనీలో కాలువపై నిర్మిస్తున్న వంతెన పనులను బుధవారం మున్సిపల్ చైర్మన్ ఎం.హర్షవర్ధన్‌రెడ్డి పరిశీలించి మాట్లాడారు. ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ప్రత్యేక చొరవ చూపి 15 ఆర్థిక సంఘం నిధులు రూ.30 లక్షలతో కాలువపై ఈ వంతెన నిర్మాణంను చేపట్టారన్నారు. ఈపనులు తొందరగా పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్ రామచంద్రారెడ్డిని ఆయన ఆదేశించారు. కార్యక్రమంలో 4వ వార్డు ఇన్‌చార్జి చంద్రారెడ్డి పాల్గొన్నారు.

గ్రంథాలయం తనిఖీ



తనిఖీ చేస్తున్న గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ లింగాల ఉషారాణి

సింహాద్రిపురం : స్థానిక గ్రంథాలయాన్ని బుధవారం గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్ పర్సన్ లింగాల ఉషారాణి గ్రంథాలయ సంస్థ సెక్రటరీ అమీరుద్దీన్‌తో కలిసి తనిఖీ చేసి రికార్డులు, పుస్తకాలను పరిశీలించారు. ఈ సందర్భంగా స్థలదాత మల్లికార్జునరెడ్డిని గ్రంథాలయ భవనాన్ని గ్రంథాలయ సంస్థ రాసి ఇవ్వాలని ఆమె కోరగా.. సర్పంచ్ అంగీకరిస్తే రాసి ఇస్తానని స్థల దాత ఆమె తెలిపారు.

నియోజకవర్గ కాపు కన్వీనర్‌గా సురేష్

కమలాపురం : నియోజకవర్గ కాపు కన్వీనర్‌గా కమలాపురం పట్టణానికి చెందిన జొన్నలగడ్డ సురేష్‌ను నియమించినట్లు కాపు రాష్ట్ర జేఏసీ చైర్మన్ అమ్మ శ్రీనివాస్ నాయుడు, కడప కాపు జేఏసీ కన్వీనర్ బండి ప్రతాప్‌లు ఉత్తర్వులు జారీ చేశారు. తనకు అప్పగించిన బాధ్యతలను శక్తి వంచన లేకుండా నిర్వర్తిస్తానని సురేష్ అన్నారు.

సంక్షిప్త వార్తలు

2020 నుంచి బకాయిల చెల్లింపులు



ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న డిపో కార్మికులు, అధికారులు

జమ్మలమడుగు : ఆర్టీసీ కార్మికులకు 2020 నుంచి రావాల్సిన బకాయిలను చెల్లిస్తామని డిపో మేనేజర్ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. బుధవారం స్థానిక డిపో గ్యారేజి ఆవరణలో కార్మికుల సమస్యలను పరిష్కరించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి చిత్రపటానికి కార్మికులు పాలాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో డిపో అసిస్టెంట్ మేనేజర్ పెద్దిరాజు, భాగ్యమ్మ, గ్యారేజి ఇన్‌చార్జి కంభగిరి, నారాయణ, కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

వైఎస్సార్ కాపు నేస్తానికి దరఖాస్తు చేసుకోండి

సింహాద్రిపురం : వైఎస్సార్ కాపు నేస్తం పథకానికి ఏపీ మంత్రి వర్గం ఆమోదం తెలిపింది. కాగా కాపు, బలిజ, తెలగ, ఒంటరి మహిళలందరూ దరఖాస్తులు చేసుకోవాలని కాపునాడు జాతీయ కార్యదర్శి తుపాకుల రాఘవేంద్ర తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతదూ 45 ఏళ్ల నుంచి 60 ఏళ్ల లోపు మహిళలందరూ ఈ పథకానికి అర్హులన్నారు. కుటంబ ఆదాయం రూ.10 వేలలోపు ఉండాలని.. ప్రభుత్వ ఉద్యోగులు, ప్రభుత్వ పెన్షన్ పొందువారు, ఆదాయ పన్ను చెల్లించేవారు అనర్హులన్నారు. ఈనెల 22వ తేదీలోపు ఈ పథకానికి దరఖాస్తులు చేసుకోవాలని ఆయన తెలిపారు.

విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులు

పులివెందుల రూరల్ : సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి విద్యా రంగంలో విప్లవాత్మక సంస్కరణలకు శ్రీకారం చుట్టి డిజిటల్ బోధనలు ప్రవేశపెట్టారని జెఎన్‌టీయూ ప్రొఫెసర్ మురళి తెలిపారు. బుధవారం పట్టణంలోని జెఎన్‌టీయూ కళాశాలలో ఉపాధ్యాయులకు ఆయన శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించి మాట్లాడారు. ప్రస్తుతం విద్యా రంగానికి పాఠ్య పుస్తకాలతోపాటు బైజూస్ కంటెంట్ ఉన్న ట్యాబ్‌లను ఉచితంగా ఇచ్చి మెరుగైన విద్య అందించడం జరుగుతుందన్నారు. అలాగే ఐఎఫ్‌పీ ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్ ప్రవేశపెట్టి మెరుగైన బోధనకు శ్రీకారం చుట్టారన్నారు. ప్రభుత్వ పాఠశాలలో బ్లాక్ బోర్డులపైన చెప్పే బోధన కన్నా ఐఎఫ్‌పీలపై విద్యార్థులకు మరింత సమర్థవంతంగా బోధన చేయవచ్చునన్నారు. ఈ అవకాశాన్ని ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకుని విద్యార్థులకు ఉదాహరణలతో అర్థమయ్యే ప్రతి అంశాన్ని వివరించాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

కారు ఢీకొని.. ఒకరికి గాయాలు

ముద్దనూరు : ముద్దనూరు–కడప రహదారిలో మండలంలోని తిమ్మాపురం సమీపంలో బుధవారం కారు ఢీకొని స్కూటర్‌లో ప్రయాణిస్తున్న వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. పోలీసుల సమాచారం మేరకు పెనికలపాడు గ్రామానికి చెందిన సుమారు 60 సంవత్సరాల గుర్రప్ప ముద్దనూరుకు వచ్చి వెళుతుండగా ఎదురుగా వస్తున్న కారు ఢీకొంది. గురప్ప కాలు విరగడంతో పాటు తలకు తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం ప్రొద్దుటూరుకు తరలించారు. మెరుగైన వైద్యం కోసం కర్నూలుకు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

అసాంఘిక కార్యకలాపాలపై దృష్టి

పులివెందుల రూరల్ : అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు అర్బన్ సీఐ రాజు తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ జిల్లా ఎస్పీ అన్బురాజన్ ఆదేశాల మేరకు గత వారంరోజుల నుంచి తనిఖీ కార్యక్రమం చేపడుతున్నామని.. ఇతర రాష్ట్రాల నుంచి మద్యం సరఫరా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతోపాటు కేసు నమోదు చేస్తున్నామన్నారు. రాత్రి సమయాల్లో చోరీలు జరగకుండా ఉండేందుకు పోలీసు సిబ్బందితో గస్తీ నిర్వహిస్తున్నామన్నారు. ఇటీవల చాలామంది యువత మద్యానికి బానిసై చిన్న, చిన్న గొడవలు పడుతూ కుటుంబాలను చిన్నాభిన్నం చేసుకుంటున్నారన్నారు. అలాంటి వారికి అవగాహన కార్యక్రమాలు కల్పిస్తున్నామన్నారు.

ఇంటింటికీ వెళ్లి ఓటర్ల జాబితా పరిశీలించండి

చెన్నూరు : బీఎల్ఓలు, సూపర్‌వైజర్లు గ్రామంలోని ప్రతి ఇంటికీ వెళ్లి ఓటర్‌లిస్ట్ వెరిఫికేషన్ చేయాలని తహసీల్దార్ పఠాన్ అలీఖాన్ తెలిపారు. బుధవారం ఆయన స్థానిక తన కార్యాలయంలో బీఎల్ఓలకు, సూపర్‌వైజర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించి మాట్లాడారు. 36 పోలింగ్ స్టేషన్లకు గాను 36 మంది బీఎల్ఓలు, సూపర్ వైజర్లు అందుబాటులో ఉంటారన్నారు. వీరంతా గ్రామాల్లో పర్యటించి నూటికి నూరు శాతం ఓటర్ల జాబితాను ప్రక్షాళన చేయాలన్నారు. ఇందుకు సంబంధించి వారి వద్ద ఉన్న యాప్‌లో ఓటర్ల డేటా అంతా పొందుపరిచామన్నారు. ప్రతి ఓటర్ కార్డును పరిశీలించాలన్నారు. ఈ ప్రక్రియ ఈనెల 21వ తేదీ నుంచి జరుగుతుందన్నారు.

తాళ్లప్రొద్దుటూరు ఎస్ఐగా మోహన్



కొండాపురం : తాళ్లప్రొద్దుటూరు పోలీస్‌స్టేషన్ ఎస్ఐగా మోహన్ బుధవారం బాధ్యత లు చేపట్టారు. 2009 బ్యాచ్‌కు చెందిన ఈయన ఇంటిలిజెన్స్ విభాగంలో విధులు నిర్వహిస్తూ బదిలీపై ఇక్కడికి వచ్చారు. జిల్లాలోని పోరుమామిళ్ల, రాజుపాళెం, రిమ్స్, ఓబుళవారిపల్లె, చిన్నచౌకు, మైదుకురు పోలీస్‌స్టేషన్లల్లో పనిచేసినట్లు ఆయన తెలిపారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న ఎస్ఐ రవికుమార్ కడప ఇంటిలిజెన్స్ విభాగంకు వెళ్లారు.